

అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు





బడీమసీద్ వద్ద ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, సీఐ రాంబాబు

త్యాగానికి ప్రతీక బక్రీద్



బోలక్‌పూర్ బడీమసీద్ వద్ద ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని బోలక్‌పూర్‌లోని బడీమజీద్ వద్ద ఎమ్మెల్యే ముఠాగోపాల్ మజీద్ ముత్తవల్లి నజీర్‌అలీ తోపాటు ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకుని, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో హిందూముస్లింలు పండుగలను ఐక్యంగా జరుపుకుంటూ మతసామరస్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు రహీం, చాంద్ పాషా, మక్బూల్, జబ్బార్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

బడీమసీద్ వద్ద పోలీసు బందోబస్తు

బడీమసీద్ వద్ద ముందు జాగ్రత్త చర్యగా ముషీరాబాద్ సీఐ రాంబాబు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, ఎస్ఐ లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు భారీ సంఖ్యలో బందోబస్తులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అంబర్‌పేటలో ఘనంగా బక్రీద్ వేడుకలు

అంబర్‌పేట: బక్రీద్ పర్వదినాన్ని శనివారం అంబర్‌పేటలో ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లోని ఈద్గాలో ఉదయం 9.30 నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మౌలానా అలీ సిద్ధికి బక్రీద్ ప్రాశస్త్యాన్ని వివరించారు. బక్రీద్ పండుగ త్యాగాల ద్వారా భగవంతునికి సేవ చేసే మార్గాన్ని చెబుతుందని తెలిపారు.

కవాడిగూడలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

కవాడిగూడ: కవాడిగూడలో శనివారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ వేడుకలను నిర్వహించారు. ఎన్‌టీఆర్ స్టేడియంలో తెలంగాణ ప్రభుత్వ క్వాజిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రార్థనల్లో జంటనగరాల నుంచి ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరై ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక షామియానాలను ముస్లింలు, మహిళలకు వేర్వేరుగా ఏర్పాటుచేశారు. ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దోమలగూడ పోలీసులు ప్రత్యేకపోలీసు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా కవాడిగూడ మసీదు వద్ద, లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ఎల్బీగూడలో ఉన్న మసీదు వద్ద, లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ కాలనీ సమీపంలో ఉన్న మసీదులో ఉదయం ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణతో ఆత్మరక్షణ



మార్షల్ ఆర్ట్స్ శిక్షణాకేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందడం ద్వారా పిల్లలు, యువత శరీరదారుఢ్యంతోపాటు ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. అశోక్‌నగర్ వెల్ఫేర్‌సెంటర్ కమ్యూనిటీహాల్‌లో శనివారం సాయంత్రం ట్రెడిషనల్ కుంగ్‌ఫై మార్షల్ ఆర్ట్స్ అకాడమి(షావోలిన్ కుంగ్‌ఫూ) నూతన శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. చైనా, కేరళలో కుంగ్‌ఫూ, కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్‌బెల్ట్ పొంది గొప్ప ప్రావీణ్యం పొందిన ఎం.వెంకటేశ్వరరావు(గ్రాండ్‌మాస్టర్) ఆధ్వర్యంలో ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు.

నేడు మృగశిర



ముషీరాబాద్ చేపల మార్కెట్‌లో పెద్దఎత్తున అమ్మకాలు

ముషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మృగశిర కార్తీ సందర్భంగా నగరంలోనే అతిపెద్ద దైన ముషీరాబాద్ చేపల మార్కెట్‌లో ఒకరోజు ముందుగానే శనివారం భారీగా చేపలు అమ్ముడు పోయాయి. నిన్న మొన్నటి కంటే చేపలను అధిక ధరలకు విక్రయించారు. ఆదివారం మృగశిర కార్తీ కావడంతో వ్యాపారులు పెద్దఎత్తున చేపలను తెలంగాణ, ఏపీ నుంచి దిగుమతి చేసుకొని భద్రపరిచారు.

కాచిగూడ రైల్వే స్టేషన్‌కు మరో గేట్ : ఏడీఆర్ఎం



కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏడీఆర్ఎం ముత్యాలనాయుడు

బర్కత్‌పుర, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ రైల్వే స్టేషన్‌కు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మరో గేట్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ డివిజన్ ఏడీఆర్ఎం ముత్యాలనాయుడు తెలిపారు. శనివారం కాచిగూడ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్లాట్‌ఫారాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, క్లాక్ రూమ్స్ తదితర వాటిని ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుతం కాచిగూడ రైల్వే స్టేషన్‌కు రెండు ప్రధాన గేట్లు ఉండగా మరో గేట్‌ను కూడా ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. రైల్వే పార్సిల్ కార్యాలయం వద్ద గేట్‌ను ఏర్పాటు చేసి టికెట్ కౌంటర్‌ను కూడా నిర్మిస్తే ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఫీవర్ ఆస్పత్రి, రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ పక్క నుంచి నేరుగా కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లే అవకాశం ఉంటుందని, దీనివల్ల ప్రధాన రెండు గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డీసీఎం అనిరుధ్, సీనియర్ డీఈఎన్ దుర్గాప్రసాద్, సీనియర్ డీఎంఈ కమల్‌కాంత్, సీనియర్ డీఈఈఎం కిరణ్‌కుమార్, సీనియర్ డీఎస్‌పీఈ సృజన్, స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

'వీఎస్టీ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించండి'

రాంనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వీఎస్టీ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను శనివారం కోరారు. ఈ మేరకు వీఎస్టీ పార్కుకు చెందిన మాతా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మిడి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు డాక్టర్ వై.మురళి, వి.నాగభూషణం, వెంకట్, మారం సురేష్‌గుప్తా, జీవనాధిత్య తదితరులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

యువత క్రీడల్లో రాణించాలి: కార్పొరేటర్

రాంనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడల్లో రాణించాలని బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి సూచించారు. డివిజన్‌లోని మల్లికార్జున్ నగర్‌కు చెందిన యువతకు శనివారం ఆమె క్రికెట్ కిట్ ఇతర క్రీడా సామగ్రిని పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజ్, వెంకటరమణరాజు, కిరణ్, రమేష్, సంతోష్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

గృహ కార్మికుల దినోత్సవానికి కిషన్‌రెడ్డికి ఆహ్వానం



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆహ్వానపత్రం అందజేస్తున్న ఎన్‌పీడీడబ్ల్యూ నేతలు

నల్లకుంట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): నేషనల్ ప్లాట్‌ఫామ్ డొమెస్టిక్ వర్కర్స్ (ఎన్‌పీడీడబ్ల్యూ) రాష్ట్ర కమిటీ డైరెక్టర్ లీసీ జోసెఫ్, వర్షిస్ తదితరులు శనివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని కలిసి ఈ నెల 16న జరిగే అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానపత్రికను అందజేశారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో గృహ కార్మికుల సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లారపు నవనీత, మంజుల, నిర్మల, మనోహర్, మాధురి, శోభ పాల్గొన్నారు.

22న ఏబీసీడీఓ జనరల్‌బాడీ మీటింగ్

చిక్కడపల్లి, జూన్ 7(ఆంధ్రజ్యోతి): అఖిల బ్రాహ్మణ సమాజాభివృద్ధి సంస్థ(ఏబీసీడీఓ) చిక్కడపల్లి జనరల్ బాడీమీటింగ్ ఈనెల 22న జరుగుతుందని ప్రధానకార్యదర్శి డా.ఎస్ఎస్.సుబ్రహ్మణ్యం తెలిపారు. న్యూనల్లకుంట సహకార గృహ నిర్మాణ సంస్థ కమ్యూనిటీహాల్, న్యూనల్లకుంటలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

పరిపూర్ణమైన మార్పే 'ఆది పురుష ధర్మ' ఆశయం

కవాడిగూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మాదిగ సమాజానికి పరిపూర్ణమైన మార్పు తీసుకురావడమే ఆది పురుష ధర్మ సమాజ ఆశయం అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ భవన్‌లో ఆది పురుష ధర్మ సమాజ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆది పురుష ధర్మ సమాజ ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ఏకు తిరుపతి, సఫాయి కార్మిక సంఘం మాజీ చైర్మన్ చింతా సాంబమూర్తి, బీఎల్ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపకులు నల్లా సూర్యప్రకాష్ హాజరై మాట్లాడారు. ఆదిపురుష ధర్మ సమాజ మాదిగ, మాదిగ ఉప కులాల సమగ్ర జ్ఞాన సముదాయాన్ని ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ముత్యాలరావు, ప్రొఫెసర్ సుభద్ర, సుదర్శన్‌బాబు, ఇటుకరాజు, జొన్న కనకరాజు, నరసింహ, సంగీతం, రాజలింగం, ప్రొఫెసర్ శోభారాణి, గొర్రె రాజయ్య, జె.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'మాలలకు మంత్రి పదవి ఇవ్వాలి'

నల్లకుంట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడంలో మాలల పాత్ర కీలకమైనదని జైభీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ జాతీయ అధ్యక్షుడు పి.బల్వంత్‌రావు అన్నారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబోయే మంత్రి వర్గ విస్తరణలో మాలలకు అవకాశం కల్పించకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం మాలల ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటి నీరు పోస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముషీరాబాద్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జీవనది ఫౌండేషన్ రాష్ట్ర నాయకుడు పి.శ్రీధర్‌చారి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 30 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకుందామన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ అధ్యక్షురాలు లక్ష్మీదుర్గ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రామకృష్ణ ముదిరాజ్, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రమౌళి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ విజయరంగ, నాయకులు ఈశ్వరమ్మ, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా హెబ్రోన్ చర్చికి గుర్తింపు

చిక్కడపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బ్రదర్ భక్తసింగ్ స్థాపించిన హెబ్రోన్‌చర్చి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని చర్చి స్థానిక దైవసేవకులు జోసెఫ్ పి.కురియన్, సొసైటీ చైర్మన్ జాన్‌సుందరం, అధికారప్రతినిధి వీరాచారి, దైవసేవకులు ఎం.ఇమ్మాన్యుయేల్, డేవిడ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 20 వేల చర్చిలు కలిగి ఉన్న హెబ్రోన్ చర్చిల వ్యవస్థాపకులు బ్రదర్ భక్తసింగ్ జయంతి వేడుకలు శనివారం గాంధీనగర్ డివిజన్ గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్‌చర్చి ప్రధాన కార్యాలయంలో జరిగాయి.

ఆకట్టుకున్న శ్రీకృష్ణలీలామృతం కూచిపూడి నృత్యరూపకం



కళాకారులను, అవార్డుగ్రహీతలను అభినందిస్తున్న అతిథులు

చిక్కడపల్లి, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణరాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కురుగంటి కళాక్షేత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకురాలు, కూచిపూడి నృత్య గురువు కె.రాధిక పర్యవేక్షణలో 50మంది శిష్యులు డా.కుందనిక కళాకారుల బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలామృతం కూచిపూడి నృత్యరూపక ప్రదర్శన ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సింహనందిని నృత్యకళాకారిణి ఓలేటి రంగమణి, వంశీ సంస్థల అధినేత డా.వంశీ రామరాజు, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ వై.మల్లేశ్వర్, వేంకటేశ్వరస్వామి భక్తులు తంగిరాల నరేష్, సీనియర్ పాత్రికేయులు డా.శంకేపల్లి భరత్‌కుమార్ పాల్గొని కళాకారులను అభినందించారు. ఈ సందర్భంగా రత్న అవార్డులను డా.బి.చంద్రకాంతరావు, వేముగంటి శ్రీధరాచార్య, ఎండీ రఫీ, వాణి రమఫి, తమన్నాశ్రీధర్‌కు ప్రదానంచేశారు.

దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ



డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు వెంకట్‌యాదవ్ తదితరులు

రాంనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణ, టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ ఆధ్యక్షతన డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లుకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య తాను వారధిగా ఉంటానన్నారు. ఈ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ జీవీ.శ్రీనివాస్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్‌నాథ్ యాదవ్, ప్రధానకార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, నాయకులు వెంకన్నయాదవ్, జానయ్యయాదవ్, చక్రధర్, గోపాలకృష్ణ, శ్రీనివాస్, అచ్యుతమ్మ, బాలుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మూలమలుపుపై ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు



గోల్నాక చౌరస్తా నుంచి ఫూలే చౌరస్తాకు వెళ్లే ప్రధానరోడ్డు లెఫ్ట్‌సైడ్ మూలమలుపున ప్రమాదకరంగా నాలుగు మ్యాన్‌హోళ్లు

గోల్నాక, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): గోల్నాక చౌరస్తా నుంచి ఫూలే చౌరస్తా వరకు వెళ్లే ప్రధాన రహదారి ఎడమ సైడ్ మూలమలుపున ప్రమాదభరితంగా మ్యాన్‌హోల్స్ ఉన్నా పట్టించుకునే నాథుడే కరువైందని స్థానికులు ఆగ్రహిస్తున్నారు. గోల్నాక చౌరస్తా నుంచి కొత్తబ్రిడ్జి వైపు వెళ్లే రోడ్డు మూలమలుపులోనే ఒకటి కాదు ఏకంగా నాలుగు మ్యాన్‌హోళ్ల మూతలు దిగబడి, పెద్దగుంతలుగా ఏర్పడ్డాయి. అయినా ఇటు అధికారులు గానీ అటు ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోవడం లేదు. ఇక్కడ నిత్యం ట్రాఫిక్‌తో రద్దీగా ఉంటోంది. ఆ మూలమలుపుననే బస్సులు ఆపడంతో బస్సుదిగుతున్న సమయంలో మహిళలు, వృద్ధులు క్రింద పడుతున్నారు. అలాగే ద్విచక్రవాహనదారులు అనుకోకుండా వాహనాలను కంట్రోల్ చేయకుండా క్రిందపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆ చౌరస్తా మూలమలుపు కూడా ఇరుకుగా ఉండడం, అక్కడే వాహనాల పార్కింగ్ చేస్తుండడం కూడా సమస్యగా మారిందని ప్రజలు వాపోతున్నారు. అక్కడే టిఫిన్ సెంటర్, టీస్టాల్, చికెన్ సెంటర్ వివిధ వ్యాపార సంస్థలు ఉన్నాయి. దీంతో వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడంతో కూడా పెద్ద సమస్యగా మారింది. దీనిని చూస్తూ ట్రాఫిక్ పోలీసులు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందంటున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



బీజేపీ రాంనగర్ డివిజన్ కమిటీని ప్రకటిస్తున్న మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, కార్పొరేటర్ రవిచారి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ తదితరులు

బీజేపీ డివిజన్ కమిటీల నియామకం

రాంనగర్, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాంనగర్ డివిజన్ నూతన కమిటీని ఆ పార్టీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, కార్పొరేటర్ కె.రవిచారి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా శ్రీరామ్ ప్రవీణ్, జక్క శ్రీనివాస్, హర్ష, ఎం.సురేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.కేశవ్, కె.ఉపేందర్, కార్యదర్శులుగా పి.ప్రభావతి, ధనలక్ష్మి, మాధవరెడ్డి, జైవీర్, కోశాధికారిగా భాగ్య, సభ్యులుగా కర్ణ, ప్రవీణ్, చంద్రశేఖర్, బాలు, శ్రీకర్, విష్ణు, సంపత్, క్రాంతి, సుధాకర్, నవీన్, నిస్సార్, రాజు, రమేష్, సుభాష్, బాలాజీ, రత్నాకర్, సుశీల్, జగదీష్, చందర్, వీరయ్య, రాకేష్, లక్ష్మణ్, ఎం.డి.షకీల్, లలిత్, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఉస్మాన్, నిఖిల్‌గౌడ్, మోహన్, కిషోర్, లడ్డుయాదవ్, మణికాంత్, వినోద్‌యాదవ్, ప్రతాప్ నియమితులైనట్లు తెలిపారు. వీరి పదవీకాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నగర నాయకులు రాంరెడ్డి, మద్దూరి శివాజీ, కలకోట అరుణ్, గడ్డం నవీన్, రఘునాథ్, జైపాల్‌రెడ్డి, బెజవాడ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడ డివిజన్ కమిటీ..

కవాడిగూడ, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ కవాడిగూడ డివిజన్ నూతన కమిటీలో అన్నివర్గాలకు ప్రాతినిధ్యం కల్పించినట్లు కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎం.రమేష్‌రాం, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం కవాడిగూడ డివిజన్ దోమలగూడ గగన్‌మహల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు నూతన కమిటీని ప్రకటించారు. బీజేపీ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడిగా సలంద్రి దిలీప్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాసముదిరాజ్, బి.కనకయ్య, జి.శ్రీధర్(వాసు), సి.శివశంకర్, ప్రధాన కార్యదర్శులుగా ఎం.కేశవరాజు. బొల్ల రమేష్‌బాబు, కార్యదర్శులుగా కె.సత్యనారాయణ, పి.రమేష్, సావిత్రి, పి.సూర్యనారాయణ, జగదీష్, మల్లేశ్వరి, కోశాధికారిగా ముత్తులక్ష్మి నియమితులైనట్లు తెలిపారు. యువ మోర్చా అధ్యక్షుడిగా బాణాల అనిల్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా సురేష్ ముదిరాజ్, మల్లికార్జునయాదవ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఎ.ప్రభాకర్ గంగపుత్ర, ప్రధానకార్యదర్శిగా హరీష్‌గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా కల్కి, ప్రధానకార్యదర్శిగా బి.శివరాజ్, మహిళామోర్చా అధ్యక్షురాలుగా పుష్పలత, కార్యదర్శిగా ప్రేరణ నియమితులైనట్లు చెప్పారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, కె.పరిమళ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్ ప్రధాన కార్యదర్శులు..



ఎంబీ.కిషోర్‌కుమార్, మల్లికార్జున్‌ను సత్కరిస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్, కార్పొరేటర్ అమృత, మాజీ కార్పొరేటర్ రమేష్

నల్లకుంట, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నల్లకుంట డివిజన్ ప్రధాన కార్యదర్శులుగా రత్నానగర్‌కు చెందిన ఎంబీ.కిషోర్‌కుమార్, ఇందిరానగర్‌కు చెందిన మల్లికార్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ నగర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రదీప్‌కుమార్, నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేష్ బీజేపీ నూతన డివిజన్ ప్రధాన కార్యదర్శులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ ఎం.శ్యామ్‌రాజ్ ముదిరాజ్, రాష్ట్రకౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్‌జోషి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కుమార్ పాల్గొన్నారు.

కాచిగూడ డివిజన్ నూతన కమిటీ..

బర్కత్‌పుర, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ కాచిగూడ డివిజన్ నూతన కమిటీని నియమించినట్లు కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బల్వీర్ తెలిపారు. డివిజన్ ప్రధానకార్యదర్శులుగా ఆర్.సంతోష్, సాయికుమార్, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున్, సురేష్, సుజాత, ఎం.ఆనంద్, కార్యదర్శులుగా శంకర్, వరలక్ష్మి, మంజుల, విజయలక్ష్మి, కోశాధికారిగా ఆనంద యాదవ్‌ను నియమించినట్లు వారు తెలిపారు.

9 నుంచి 25 వరకు సంకల్ప సభలు, పోటీలు

బర్కత్‌పుర, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 9 నుంచి 25 వరకు బీజేపీ ఆధ్వర్యంలో సంకల్ప సభలు, వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్ తెలిపారు. శనివారం బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ వనం రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమర్జెన్సీ చీకటి రోజులను నేటి యువతకు తెలియజేసే విధంగా డివిజన్ల వారీగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23న డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, నియోజకవర్గం కన్వీనర్ శ్యామ్‌రాజ్ ముదిరాజ్, బీజేపీ నాయకుడు ఎం.మధుసూదన్‌యాదవ్, డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్‌జోషి తదితరులు పాల్గొన్నారు.